విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 28, జనవరి 2023

వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించే విధానాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర - డి.హీరేహాళ్ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విద్యుత్ పంపు సేట్లకు మీటర్లు బిగించే విధానాన్ని రద్దు చేయాలని సీపీఐ తాలుకా కార్యదర్శి ఎం.నాగార్జున డిమాం డ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రం లో ఏపి రైతుసంఘం,సీపీఐ నాయకులతో కలిసి ఆయన విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న రైతులంతా వ్యతిరేకిచ్చినప్పటికీ ప్రభుత్వం మాత్రం కేంద్ర ప్రభుత్వ విధానాలకు తలవగ్గి విధానాన్ని అమలు చేస్తూ ఉన్నదని, రాష్ట్రంలోని కోటి 89లక్షల విద్యుత్ వినియోగ దారులకు ఫ్రీ ఫైడ్, స్మార్ట్ మీటర్లు బిగించడానికి రంగం సిద్ధమైందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ పంపుసెట్లకు మీటర్ల ప్రక్రియ ప్రారంభమైందని, దీనివలన వ్యవసాయంలో ఉచిత విద్యుత్తుకు క్రమంగా మంగళం పెట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో రైతులను పంటలు పెట్టడానికి, పెట్టుబడి లేక విత్తనాలు, ఎరువులు ధరలు విపరీతంగా పెరిగాయని, అదేవిధంగా విద్యుత్ చార్జీలు పెరిగి రైతులపై అనేక భారాలు పడుతున్నాయన్నారు. 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందరికి అందిస్తామన్న జగన్మోహన్ రెడ్డి హామీలను మరిచారన్నారు. ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో అనేక రకాలుగా విద్యుత్ భారాలు వేస్తూనే ఉన్నారని, కేంద్ర ప్రభుత్వమే సిపిఐ పోరాటాలు చేస్తున్న విద్యుత్ ఉత్పత్తి చేయడానికి వినియోగించే బొగ్గు గనులను ఆదాని.తదితర కార్పొరేట్లకు కట్టబెట్టి నందుకు శ్రీకారం చెప్పిందన్నారు. దీనివల్ల కార్పొరేట్లకు అధిక లాభాలవస్తాయని, ప్రజలపై అనేక భారాలు పడుతాయని, వ్యవసాయ మీటర్లు ఇళ్లకు స్మార్ట్ మీటర్లు ఆపాలన్నారు. సమస్య పరి ష్కారం కాకపోతే సమస్య పరిష్కారం కొరకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. సీపీఐ నాయకులు హనుమంతు,నరసింహులు,హీరేహాళ్మండలకార్యదర్శితిప్పేస్వామి,ఏపీరైతుసంఘంశివన్న,రైతులు పాల్గొన్నారు.

ఉద్దేపూర్వకంగానే చేదోడు పథకానికి దూరం చేస్తున్నారు

విశాలాంధ్ర - అనంతపురం అర్బన్ : వైసీపీ ప్రభుత్వం ఉద్దేశ్య పూర్వకంగానే చేదోడు పథకానికి చేతి వృత్తి దారులను దూరం చేస్తున్నారని సీపీఐ అను బంధం ఏపి చేతి వృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు లింగమయ్య పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం వృత్తి దారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి హరికృష్ణ,ఉపాధ్యక్షులు నాగప్ప, వెంకట నారాయణ, నగర అధ్యక్షుడు గోవింద రాజులు ,గౌరవాధ్యక్షుడు జొన్నగిరి నారప్ప తో కలసి బిసి కార్పొరేషన్ ఈడి నాగమునికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లింగమయ్య మాట్లాడుతూ రజకులు, నాయీబ్రాహ్మణులు, దర్జీలు తదితర చేతి వృత్తి దారులు చేదోడు పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు కనీసం 10 రోజులు సమయం ఇవ్వాలన్నారు. చేదోడు పథకానికి సంబంధించిన అర్హులను కుడించడానికే సమయం గడువు కుదించారని అసహనం వ్యక్తం చేశారు. అంతేకాకుండా అర్హులకు విద్యుత్ బిల్లును ముడిపెట్టి చేదొడుకు దూరం చేస్తున్నారని మండిపడ్డారు. సాధ్యంకాని నిబంధనలు రద్దు చేసి దరఖాస్తు చేసుకుంటున్న ప్రతి చేతి వృత్తి దారునికి చేదోడు పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. చేతి వృత్తి దారుల సమాఖ్యజిల్లాకార్యవర్గసభ్యులు ప్రసాద్, రామంజీ, వెంకటేష్, నిఖిల్,నారాయణ స్వామి పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు ఫేసియల్ అటెండెన్స్‌ను రద్దు చేయాలి

విశాలాంధ్ర - గుంతకల్లు : మున్సిపల్ కార్మికులకు ఫేసియల్ అటెండెన్స్ తీసివేసి పాత వద్ధతిలోనే అటెండెన్స్ వేయాలని ఏఐఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్ డిమాండ్ చేశారు, ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా శుక్రవారం గుంతకల్లు మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న అం బేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. రాజేష్‌గౌడ్ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువొచ్చిన ఏపిఎఫ్ ఆర్ ఎస్ సిస్టంను మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్, కార్మికులు కూడా వారి మొబైల్స్ ద్వారా ప్రతి దినం 4మార్లు లొకేషన్స్ నందు హాజరు తీసుకోవాలని ఇప్పటికే చాలా మున్సిపల్ కార్పోరేషన్‌ల నందు కమిషనర్లు కార్మికులకు హుకుం జారీ చేస్తున్నారని అన్నారు, నిరక్ష్యరాసులు అయిన స్మార్ట్ ఫోన్ల వాడకం తెలియని మున్సిపల్ కార్మికులు తమ మస్టర్ పడుతుందో లేదో అని భయాందోళనల్లో ఉన్నారన్నారు. జనవరి 28న మున్సిపల్ కార్యాలయాల ఎదుట ధర్నాలు. జనవరి 30న కలెక్టర్ కార్యలయం ఎదుట ధర్నాలు. ఫిబ్రవరి8న మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ కార్యాలయం ముట్టడి.గుంతకల్ ఏఐటియుసి కార్యదర్శి ఈశ్వరయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నరసయ్య, కొండయ్య, నాగరాజు, చిన్నా, పెంచలయ్య, శ్రీనివాసులు, రవి పాల్గొన్నారు.

హెల్మెంట్ ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - గుంతకల్లు : ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం వల్ల యాక్సిడెంట్లలో రక్షణ కవచంగా ఉంటుందని డిఎస్పి నంసింగప్ప విద్యార్థులకు వివరించారు శుక్రవారం పట్టణంలోని సరస్వతి జూనియర్ కళాశాలలో జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా డిఎస్పి నరసింగప్ప ఆధ్వర్యంలో 300 విద్యార్థులకు మా చిన్నప్పుడు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ సీఐ రాముసుబ్బయ్య, ఎస్సై మురా హరి బాబు, ప్రిన్సిపల్ జోసెఫ్, ఉపాధ్యాయులు సారాభాయి పాల్గొన్నారు. డిఎస్పి నర్సింగప్ప మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అన్నారు. సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. త్రిబుల్ డ్రైవింగ్ ప్రమాదకరమని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. అతివేగం ప్రాణాలకు ప్రమాదకరమన్నారు. పోలీసు సిబ్బంది,300మంది విద్యార్థులు పాల్గొన్నారు.

లోకాయుక్తకు వెళ్లిన వైకాపా నాయకుడి ఫిర్యాదు

విశాలాంధ్ర - విడపనకల్లు: మండల పరిధిలోని డోనేకల్ గ్రామ అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు లోకయుక్త ఫిర్యాదు. స్పందించి క్షేత్ర స్థాయిలో శుక్రవారం మరోసారి గోప్య విచారణ జరిగింది. విడపనకల్లు మండల డోనేకల్లు గ్రామ చెందిన వైసిపి నాయకులు రాంబాబు లోకాయుక్త ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణకు గుంటూరులోని వ్యవసాయ కమిషనరేట్ నుంచి జెడిఎ వి.డి.వి కృపాదాస్ శుక్రవారం గ్రామానికి వెళ్లి గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో రైతుల ద్వారా మరోసారి సిబ్బంది ని రైతులను గోప్య విచారణ చేశారు. ఈ విషయమై రాంబాబు మాట్లాడుతూ తమ గ్రామంలో అర్హులైన రైతులకు పరిహారం విషయంలో అన్యాయం జరిగిందని అన్నారు. అందరికీ న్యాయం చేయాలని కోరుకుంటూ ఫిర్యాదు చేశానని తెలిపారు. గ్రామంలో సుమారుదాదాపు 500మంది రైతులు ఉన్నారని తెలిపారు. అయితే శుక్రవారం రెండోసారి విచారణ చేయడంతోనే పలు సంబంధించిన శాఖ అధికారులతో పలు నివేదికలు సిద్ధం చేశారు. ఈ క్రాప్ నమోదు, రికార్డులు పై సోషల్ ఆడిట్ రికార్డ్స్ సాఫ్ట్వేర్ నివేదిక రెవెన్యూ అధికారుల నివేదిక వీటన్నిటి డేటాను పరిశీలించి ఆ నివేదికను కమిషనర్‌కి అందజేస్తామని తెలిపారు. తహసిల్దార్ బ్రహ్మయ్య, ఏడీఏ పద్మజ, ఏఓ పెన్నయ్య, ఏ ఈ ఓ రాఘవేంద్ర, వీఆర్వోలు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదానంకు విరాళం

విశాలాంధ్ర - డి.హీరేహాళ్ : మండల పరిధిలోని మురడి గ్రామంలో ప్రసిద్ధ పుణ్యక్షేంత్రమైన శ్రీ ఆంజినేయస్వామి ఆలయంలో నేడు స్వామి రథోత్సవాన్ని పురష్కరించుకుని, రథోత్సవంలో పాల్గొనే భక్తులకు అన్నదానంకు ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసన సభ్యులు కాపు రామచంద్రారెడ్డి రూ.30వేలు విరాళం అందించారు. గ్రామ సర్పంచ్ పుష్పావతి, ఎంపిటిసి సభ్యులు అనిత సురేష్‌లకు నగదును అందించారు. గత 14సంవత్సరాల నుండి రాయదుర్గం నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

కంపచెట్లు తొలగింపు

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ మండలం పెన్నహెూబిలం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ సమీపంలో ఉన్న బొగురు గుండ్ల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం యొక్క పరిసర ప్రాంతాల్లో కంప చెట్లను శుక్రవారం తొలగించారు. భక్తులకు సౌకర్యార్థంచేసినట్లు ఆలయ ఈవో కె విజయకుమార్ తెలిపారు. ఆలయం చుట్టూ పెద్ద ఎత్తున పెరిగిన కంపచెట్లను తొలగించడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా మారెమ్మ తల్లి ప్రతిష్ట

విశాలాంధ్ర - యాడికి : మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డులో వున్న వాటర్ ట్యాంక్ దగ్గర నూతనంగా నిర్మించిన గుడిలో శ్రీ మారెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రతిష్ట కార్యక్రమానికి ఎంపీపీ బొంబాయి ఉమాదేవి,మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాస చంద్రమోహన్, ఎంపీటీసీ సభ్యులు బొంబాయి బ్రదర్ వెంకట నాయుడు, గొడ్డుమర్రి రామమోహన్ వార్డుమెంబెర్స్ మేకల రామచంద్ర, బాలపెద్దయ్య మరియు జానపాటి రాజు,జానపాటి స్వామి, కిషోర్ యాడికి గ్రామ ప్రజలు పెద్దఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సేవలు భేష్

విశాలాంధ్ర-విడపనకల్లు : మండల కేంద్రంలోని వైద్యో నారాయణ హరి, వైద్యులు దేవుళ్లతో సమానమని అర్థం, తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారనే నానుడిని అక్షర సత్యంగా నిరూపించారు. విడపనకల్లు మండల వైద్యాధికారి డాక్టర్ జెవి శ్రీదర్ గత ఐదు సంవత్సరాల నుండి విడపనకల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సేవలు అందిస్తూ, మండల ఆరోగ్య కేంద్రానికి జాతీయస్థాయి గుర్తింపు తెచ్చేందుకు ఆయన ఎంతో కృషి చేశారు. మారుమూల మండల ఆరోగ్య కేంద్రాన్ని కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లారు. పారిశుద్ధ్య నిర్వహణలో, సమయపాలనను పాటించడంలో, వైద్య సిబ్బందిని సమన్వయం పరచడంలో డాక్టర్ జెవి శ్రీదర్ తన ప్రత్యేకతను చాటుకున్నారు. మండల కేంద్రంలోని గ్రామాలలో తనకంటూ ఒక గుర్తింపును తెచ్చుకున్నారు. మండల గ్రామాల ప్రజల పాలిట "పేదల డాక్టర్" గా శ్రీదర్ పేరు తెచ్చుకున్నారు. కరోనా విపత్కర కాలంలో ఎంతో ధైర్య సాహసాలు ప్రదర్శించి మండల ప్రజలకు వైద్య సేవలు అందించడంలో తనదైన ముద్రను వేశారు. పిల్లలు, వృద్ధుల ఆరోగ్య సంరక్షణ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధను చూపించారు. మహిళలు, గర్భిణీల ఆరోగ్య సంరక్షణలో ప్రభుత్వ పథకాలు అందించడంలో డాక్టర్ శ్రీదర్ విశేషమైన కృషి చేశారు. ప్రభుత్వ అధికారులు అంటే ఇలా ఉండాలని ఎందరికి స్ఫూర్తిదాయకంగా నిలిచారు.

గృహ నిర్మాణానికి వ్యయాన్ని పెంచండి

విశాలాంధ్రబ్యూరో - అనంతపురం : ప్రభ్యత్వామంజూరు చేసిన ప్రతి ఇంటికి ఉచితంగా ఇసుక,సిమెండ్ ఇవ్వాలి అదేవిదంగా 5లక్షలు నగదు ఇచ్చి జగనన్న కాలనీ లబ్ధిదారులను ప్రభుత్వం మంజుచేసి ఆదుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణస్వామిడిమాండ్ చేశారు.శుక్రవారం పుట్లూరు మండలంలోని ఓబుళాపురం గ్రామంలోజగనన్న లేఔట్‌ని సీపీఐ మండల కార్యదర్శి డి.పెద్దయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణ స్వామి నియోజకవర్గ, కార్యదర్శి నారాయణస్వామి హాజరయ్యారు. నారాయణ స్వామి లు మాట్లాడుతూ పుట్లూరు మండలంలో జగనన్న లేవుట్ నందు దాదాపుగా 122 ప్లాట్లకు గాను. 108 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు ఇచ్చినారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఒక్కో లబ్ధిదారుడు కి 1,80000 రూపాయలు ఇస్తున్నారు, ఆ అమౌంట్ ఒక్కో లబ్ధిదారుడు కి ఏ మాత్రం సరిపోవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న డబ్బులు కి మళ్ళీ ఒక్కొక్కరు 5 లక్షలు వరకు అప్పులు చేసుకోవాల్సి వస్తుంది.కావున ఒక్కో లబ్ధిదారుడు కి ఇసుక, సిమెంట్ ఉచితంగా ఇస్తూ, 5లక్షల రూపాయలు ఇవ్వాలని అలాగే మీరు ఇక్కడ ఇస్తున్న ఇంటి స్థలాల కొలతలు చాలా తక్కువగా ఉన్నాయి,గ్రామీణ ప్రాంతాల్లో కనీసం 3 సెంట్స్ ఇస్తే వాళ్ళు పశువులు ఏనుములు, ఎద్దులు కట్టేసుకోవడానికి వీలుగా ఉంటుంది, కానీ మీరు అలా ఇవ్వకుండా 1,1/2, సెంట్ స్థలం ఇస్తే వాళ్ళు ఇళ్ళు ఎక్కడ కట్టుకుంటారు, పశువులు ఎక్కడ కట్టేసుకుంటారు,కావున గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్స్, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్స్ ఇవ్వాలి..ఇప్పటికే మీరు ఇచ్చిన స్థలాలు వాళ్లకి ఇళ్ళు కట్టుకోవడానికి సరిపోక,ఇంకొంతమంది అయితే అప్పులు చేసుకోలేక మీ ప్లాట్స్ మాకు వద్దు అని వెళ్లిపోతున్నారు. ఆకాలనీలకి రోడ్డు పరిస్థితి చాలా దారుణంగా ఉంది. అలా కాకుండా ముందుగానే పట్టాలు పంచడం వల్ల చాలామంది వెనక్కి వెళ్లిపోతున్నారు. అలాగే వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో లబ్ధిదారుడుకి 5లక్షల రూపాయలు ఇవ్వాలని, అలాగే జగనన్న కాలనీల కి రోడ్డు సౌకర్యం,విద్యుత్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వంని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 5వ తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని లేఔట్ లని పరిశీలించి ఫిబ్రవరి 6వ తేదీన లబ్ధిదారులను కలుపుకొని అన్ని కలెక్టర్ కార్యాలయాలు దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించి అప్పటికి ప్రభుత్వం దిగి రాకపోతే ఫిబ్రవరి 22న విజయవాడలో జరిగే మహాధర్నా లబ్ధిదారులు అందరూ రావాలని సూచించారు.గ్రామా శాఖ కార్యదర్శి.టి.నాగరాజు,మహిళాసమాఖ్యకార్యదర్శి.శాంతకుమారి, సిహెచ్‌పిహెచ్ మండ లఅధ్యక్షకార్యదర్శులు. రమేష్,పెద్దన్న,వ్యవసాయ కార్మిక సంఘం.రాజు, లక్ష్మీ నారాయణ, చేతివృదారుల సమాఖ్య అధ్యక్షుడు. సి.ఓబులపతి, పెద్ద కొండయ్య, శివ,దావీద్, గ్రామ శాఖ సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కూడేరు : మండలం కూడేరు, అరవకూరు గ్రామాల నందు జగనన్న కాలనీలలో లబ్ధిదారులను శుక్రవారం కలిసి హౌసింగ్‌లను పరిశీలించారు. సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల సందర్భంగా నవరత్నాలలో భాగంగా ప్రకటించిన ఇండ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా గృహ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉరవకొండ నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి జె మల్లికార్జున, మండల పార్టీ కార్యదర్శి నారాయణమ్మ, మండల పార్టీ నాయకులు రమణ, వన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి హాజరైన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర - గుంతకల్లు : పట్టణంలోని శుక్రవారం మేరీ మాత చర్చ్ కళ్యాణ మండపంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు కుమార్తె గీత, రాజశేఖర్ వివాహ వేడుకల్లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.గోవిందు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి.మహేష్, సీపీఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ సీపీఐ మండల కార్యదర్శి రాము రాయల్, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి, గౌస్,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుల్లయ్య, జి.చిరంజీవి, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి పిసి కుల్లాయప్ప, మహిళ సమైక్య రాష్ట్ర కార్యదర్శి పద్మావతి, ఎఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య, ఎఐటియుసి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర, మహిళా సమైక్య నియోజవర్గం కార్యదర్శి రామంజిన్నమ్మ,సిపిఐ నాయకులు మల్లయ్య,బాబా ఫకృద్దిన్,మురళీకృష్ణ,ఉమ్మర్ బాషా,వెంకట రాముడు, నాగేంద్ర,దౌలా,చిదాంబరం, ఏఐఎస్ఎఫ్ నియోజవర్గం కార్యదర్శి వెంకట్ నాయక్, నియోజవర్గం ఆర్గనైజింగ్ కార్యదర్శి వినోద్ కుమార్, పట్టణ కార్యదర్శి చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సే... ప్రభుత్వ లక్ష్యం"

విశాలాంధ్ర-శెట్టూరు : ప్రజా శ్రేయస్సు జగనన్న లక్ష్యం ప్రజలతో మమేకమవుతూ సంక్షేమాన్ని వివరిస్తూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమను మంత్రి ఉషాశ్రీచరణ్ మండల పరిధిలోని శుక్రవారం పెరుగు పాలెం, బుడ్డయ్య దొడ్డి, గంటయ్యదొడ్డి, కాటప్ప గారి తోట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టింది. ప్రతి గడపకు తిరిగుతూ సమస్యలు తెలుసుకుంటూ మన సీఎం వై.యస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి ప్రతి ఇంటికి వెళ్లి వివరిస్తూ ప్రతి లబ్ధిదారులకు పథకాల కరపత్రాలను అందజేసింది. గ్రామ సర్పంచ్ తిమ్మరాజు, సత్యనారాయణ రెడ్డి, నాగరాజు, వైసిపి నాయకులు శ్యాంసుందర్ చౌదరి, కో ఆప్షన్ నెంబర్ మన్సూర్, గోవిందరాజులు, మాజీ సర్పంచ్ రమేష్, తహసిల్దార్ ఫణి కుమార్, ఇంచార్జ్ ఎంపీడీవో గంగావతి, ఎంఈఓ శ్రీధర్, జేఈ సురేంద్ర ప్రసాద్, డాక్టర్ ప్రసాద్, వైద్యాధికారి సాయి, ఇంజనీర్ కాంచన, సూపర్వైజర్ రాధమ్మ,,హౌసింగ్ ఏఈ ప్రసాద్, ఏపీఓ రమేష్, డిప్యూటీ తాహసిల్దార్ మహేశ్వర్ రెడ్డి, జయకృష్ణ పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, వీఆర్వో వీరేష్, బాబు, ఆంజనేయులు, గ్రామ వాలంటీర్లు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

29నుంచి సరిగమప సింగింగ్ ఛాంపియన్‌షిప్

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం : గత ఏడాది జీ తెలుగు ఛానల్ లో ప్రసారమైన సరిగమప ది సింగింగ్ సూపర్ స్టార్ సూపర్ సక్సెస్‌తో సరి కొత్త సీజన్ సరిగమప ఛాంపియన్ షిప్‌ను తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నట్టు జీ తెలుగు చీఫ్ కంటెంట్ ఆఫీసర్ ఆఫ్ తెలుగు క్లస్టర్ అనురాధ గూడూరు చెప్పారు.ఈసారి కొత్త కంటెస్టెంట్స్ మధ్య కాకుండా ఇదివరకు సీజన్లలో గెలిచిన ఛాంపియన్స్ మధ్య ఈ ఛాంపియన్షిప్ టైటిల్ కోసం పోటీ జరగబోతోందన్నారు. తెలుగు రాష్ట్రా ల్లోని అత్యంత ప్రతిభావంతులైన గాయకులకు ప్రత్యేక వేదికను అందిం చాలనే లక్ష్యంతో కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సరిగమప ఛాంపి యన్‌షిప్‌లో గత సీజన్‌లలోని విజేతలు, బెస్ట్ ఫెర్ఫామర్స్ ఆరుగురు చొప్పున నాలుగు జట్లుగా తలపడనున్నారని, ఛాంపియన్‌లతో సరిగమప ఛాంపి యన్‌షిప్ పోటీ జనవరి 29నుంచి ప్రతి ఆదివారం రాత్రి 9గంటలకు జీతెలుగులో ప్రసారం కానుందన్నారు.టాలెంట్‌ను ప్రోత్స హించడంలో ఎప్పుడూ జీ తెలుగు ముందుంటుందని డ్యాన్సింగ్, సింగింగ్ షోలతో మట్టిలో మాణిక్యాలను గుర్తించిన ఘనత జీతెలుగుకే దక్కు తుందని చెప్పారు.

ఉత్తమ అవార్డులు అందుకున్న అధికారులు

విశాలాంధ్ర-ఉరవకొండ : గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ పురస్కారాలను కలెక్టర్ నాగలక్ష్మి సెల్వరాజన్ చేతుల మీదుగా అందుకున్న స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ చంద్రమోహన్, ఉరవకొండ అర్బన్ కానిస్టేబుల్ కులశేఖర్ రెడ్డి, రూరల్ స్టేషన్ కానిస్టేబుల్ ఓబులేసును శుక్రవారం ఉరవకొండ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తూ ఉత్తమ పోలీసులుగా ప్రశంసా పత్రాలను అందుకోవడం అభినందనీయమని ఉరవకొండ రూరల్ సీఐ శేఖర్ అర్బన్ సిఐ హరినాథ్ పేర్కొన్నారు. ఉత్తమ పోలీసులుగా ఎంపికైన ముగ్గురు నిత్యం ప్రజలతో సత్సంబంధాలు కలిగి అంకితం భావంతో విధినిర్వాహన చేస్తున్నారని విడపనకల్లు మాజీ జడ్పిటిసి సభ్యులు తిప్పయ్య, మండల కన్వీనర్ బసన్న, ఉరవకొండ ఉప సర్పంచ్ వన్నప్ప కో ఆప్షన్ సభ్యులు లతీఫ్ యువజన నాయకులు ధనరాజు పేర్కొన్నారు.ఉత్తమ పోలీసులుగా ప్రశంస పత్రాలు అందుకున్న ముగ్గురు పోలీసులను జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగమల్లి ఓబులేసు అభినందిస్తూ ఘనంగా సన్మానం చేశారు.

విశాలాంధ్ర - కనేకల్లు : జనవరి 26వ తేది రిపబ్లిక్ డే సందర్భంగా తన ఉద్యోగ నిర్వహణలో అన్ని అంశాల యందు ఉత్తమ ఫలితాలు సాధించినందుకు గాను బెస్ట్ కమ్యూనిటీ కోఆర్డినేటర్‌గా సీసీని ఎంపిక కావడం వల్ల జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న సి. తిప్పేస్వామి ని కనేకల్ ప్రీతీ మండల సమైక్య సభ్యులు సంఘ సభ్యులు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఏరియా కోఆర్డినేటర్ గంగాధర మాట్లాడుతూ ప్రతి ఉద్యోగం పనిని దైవంగా భావిం చి పేదలకు మంచి అవకాశాలు కల్పించి వారికి మంచి జీవనో పాదులు ద్వారా వారి జీవనవిధానంలో మార్పు తీసుకు రావాలని కోరారు. ప్రతి ఉద్యోగి మీరు కూడా మీ పనిలో మంచి ప్రతిభను కనబరిచి అవార్డు పొందాలని కోరుకుంటున్నా నన్నారు. ఈ కార్యక్రమం లో పీఎం గోవిందప్ప, సిసిలు, మండల సమైక్య లీడర్లు, ఎస్ఎస్ఏ ఎర్రమ్మ పాల్గొన్నారు.

పరిసరాలను ప్రతి ఒక్కరు శుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : దోమ పీడిత వ్యాధుల నివారణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఫ్రైడే - డ్రైడే" కార్యక్రమం లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వీరబ్బాయి శుక్రవారం జిల్లా మలేరియా అధికారి డి. ఓబులు తో కలిసి మంగలవారి కాలనీ యూపీహెచ్ సి పరిధిలోని మారుతి నగర్ లో ఫ్రైడే డ్రైడై కార్యక్రమ నిర్వహణ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిమాట్లాడుతూ..మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోక పోవడం పోవడం వల్లనే అనేక వ్యాధులకు కారణం అని చెప్పారు. తమ ఇంటినిఏ విధంగా శుభ్రంగా ఉంచుకుంటారో తమ ఇంటి పరిసరాలను కూడా ప్రతి ఒక్కరూ శుభ్రంగా ఉంచుకుంటే దోమల ద్వారా వచ్చే వ్యాధులను నిర్మిలించవచ్చునని సూచిం చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఫ్రైడే డ్రైడే' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాముల అవ్వాలని కోరారు. జిల్లా మలేరియా అధికారి మాట్లాడుతూ... ప్రతి సచివాలయంలో జ్వర సర్వే, దోమ లార్వా గుర్తింపు తొలగిం పు,కీటక జనిత వ్యాధులపై అవగాహన తదితర కార్యమాలను ఖచ్చితంగా చేపట్టాలని చెప్పారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా డెంగ్యూ వంటి రోగాల నివారణ సాధ్యమన్నారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమం ద్వారా ప్రతి శుక్రవారం డెంగ్యూ మరియు మలేరియా నివారణకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలలోఅవగాహన కల్పించాలని సూచించారు.యూపీహెచ్ సి మంగలవారి కాలనీ వైద్యాధికారి డా.మౌనిక, హెల్త్ సూపర్ వైజార్లు సయ్యద్ నూర్ బాషా, శేఖర్, ఏ ఎన్ ఎం రుక్మిణి బై, శానిటేషన్ సెక్రెటరీ చంద్రకళఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో మహిళా మృతి

విశాలాంధ్ర - విడపనకల్లు : మండల పరిధిలోని హావలిగి గ్రామం విద్యుత్ షాక్ మహిళా కురుబ గొనాల వసంతమ్మ(28) మృతి చెందిన విషాద ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కురుబ గోనాల వన్నూరు స్వామి భార్య సాయంత్రం పంచాయతీ నీటి సరఫరా మోటార్ కనెక్షన్ ఇవ్వగా మోటర్‌కు విద్యుత్ సరఫరా కావడంతో షాక్ కొట్టి అక్కడికక్కడే మహిళా మృతి చెందింది.ఈమేరకు ఘటన స్థలానికి పోలీస్‌లు విచారణ జరుపుతున్నారు.

సంక్షేమం కోసం ఆలోచించే ప్రభుత్వం వైసీపీ

విశాలాంధ్రబ్యూరో - అనంతపురం : నగరానికి ధీటుగా పంచాయితీలను అభివృద్ధి చేస్తున్నట్లు అనంత పురం ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం రుద్రంపేట-1,సాయంత్రం 39వ డివిజన్‌లో ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరిస్తూ రూపొందించిన ప్రత్యేక బుక్‌లెట్లను ప్రతి ఇంటికీ అందజేశారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ సిఎం జగన్ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమ విప్లవం కొనసాగుతోందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఆలోచించే ప్రభుత్వం తమదని చెప్పారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చొరవతో అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు.జెడ్పి చైర్ పర్సన్ గిరిజమ్మ,మేయర్ వసీం సలీమ్,జెడ్పిటిసి చంద్ర,ఎంపీపీ వరలక్ష్మి, వైస్ ఎంపిపి బాలాజీ,సర్పంచ్ సుగాలి పద్మావతి, వైస్ సర్పంచ్ నరేంద్రరెడ్డి,స్థానిక ఎంపీటీసీ ఓంప్రకాశ్ రెడ్డి,39వ డివిజన్ కన్వీనర్ చింతకుంట మధు,వివిధ కార్పొరేషన్‌ల డైరెక్టర్ లు,కార్పొరేటర్లు,వైసీపీ అనుబంధ సంఘాల నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైయస్సార్ జలకళను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని వివిధ గ్రామాల్లోని చిన్న సన్నకార రైతులు వైయస్సార్ జలకళను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పద్మచంద్రశేఖర్ రెడ్డి, ఉపాధిహామీ ఏపీ డి జయ కుమార్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఏలంజి సచివాలయ పరిధిలోని కానాపురం గ్రామంలో గంగమ్మ మహిళ రైతు పొలంలో వైయస్సార్ జలకళ కింద బోర్లు వేసేందుకు ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా రైతు పొలంలో సమృద్ధిగా నీరు పడటంతో ఆనందం వ్యక్తం చేసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, రాయదుర్గం శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ కాపు రామచంద్ర రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండలంలోని ఏ లంజి సచివాలయ పరిధిలో వైయస్సార్ జలకళ కింద 11 మంది రైతులు ఎంపికైనట్లు వారు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని సన్న చిన్న కారు రైతులు వైయస్సార్ జలకళకు దరఖాస్తులు చేసుకోవాలని, అర్హులైన వారందరికీ బోర్లు వేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈపిడి అసిస్టెంట్ దేవరాజ్, ఉపాధి హామీ ఈసీ రాజేష్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్లు సుధాకర్, రమేష్, నాగేంద్ర, సర్పంచ్ తిమ్మక్క, ఎంపీటీసీ తిమ్మప్ప, రైతులు పాల్గొన్నారు.

గర్భవతులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - బొమ్మనహాళ్ : మండలంలోని కొలగానాహళ్లి, శింగేపల్లి గ్రామాలలో డాక్టర్ గీత భార్గవి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది శుక్రవారం ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగాహై రిస్క్ గర్భవతులు ప్రధాన లక్ష్యంగా "ఏ తల్లి జన్మ నిస్తూ మరణించ కూడదని, ఏ బిడ్డ జన్మిస్తూ మరణించ కూడదని," అన్న నినాదంతో బిపి, సుగరు రక్త పరీక్షలు నిర్వహించి, వైద్యం అందించటం జరిగింది. బాల్య వివాహాలు చేయరాదని, రక్త వృద్ధికి పౌష్టికాహారం,ఐరన్ మాత్రలు తినాలని, హై రిస్కు గర్భ వతులు నిత్యం వైద్యుల పర్యవేక్షణలో ఉండాలని, తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఎం.ఎల్.హెచ్.పి గౌతమి, ఏఎన్ఎం నాగరత్నమ్మ, ఆరో గ్యకార్యకర్త వెంకట రమణ ,ఆశ వర్కర్లు శకుంతల, గిరిజ,డేటా ఎంట్రీ హరి, పాల్గొన్నారు.

వివాహ వేడుకకు హాజరైన బొంబాయి రమేష్

విశాలాంధ్ర - యాడికి : తాడిపత్రిలోని పుట్లూరు రోడ్డులో వున్న పద్మావతీ కల్యాణమండపం జరుగుతున్నమహేష్‌నాయుడు వెడ్స్ జ్యోత్స్న చౌదరి వివాహ వేడుకకు శుక్రవారం మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు,ఉపసర్పంచ్ కాస చంద్రమోహన్, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితో పాటు ఈ వివాహానికి ఎంపీటీసీ సభ్యుడు బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు,సతీష్ కుమార్ రెడ్డి, కిషోర్, దూద్ వలి తదితరులు హాజరైయ్యారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, శనివారం 28, జనవరి 2023

ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా సిమెంట్, ఇసుకను ఇవ్వాలి

విశాలాంధ్ర-కదిరి: జగనన్న ఇంటి నిర్మాణానికి సిమెంట్, ఇసుక ఉచితంగా పంపిణీతో పాటు ఐదు లక్షలు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కదిరి పట్టణం లోని స్థానిక సీపీఐ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న కాలనీలకు మౌలిక సదుపాయాలు కల్పించలేదని ఇళ్ల నిర్మాణాలు చేపట్టడానికి లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రస్తుతం ఉన్న ధరలకు 1,80,000 ఏమాత్రం సరిపోదని, లబ్ధిదారులు అప్పులు చేసుకుని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. టిడ్కో ఇళ్ల నిర్మాణాలు త్వరితగతన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాల అధ్వర్యంలో నియోజవర్గ కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఫిబ్రవరి 6న శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామన్నారు. అప్పటికి ప్రభుత్వం స్పందించక పోతే ఫిబ్రవరి 22న విజయవాడలో రాష్ట్రస్థాయి మహా ధర్నా నిర్వహించడం జరుగుతుంద˝న్నారు.ఈ మహా ధర్నా కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వల్లం రాజేంద్రప్రసాద్,ఇసాక్, సీపీఐ తాలుకా సహాయ కార్యదర్శి ఇమ్రాన్, పట్టణ కార్యదర్శి లియాకత్, సహాయ కార్యదర్శి మనోహర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి బిల్లుకుల్లాయప్ప,ఆర్గనైజింగ్ కార్యదర్శి నరసింహులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ ఒకటి రద్దు చేయాలి

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ నందు రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన చీకటి నల్ల జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలని శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. సిపిఐ పట్టణ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, బ్రిటిష్ కాలంనాటి నల్ల జీవో చట్టం రాష్ట్ర ప్రభుత్వం తెచ్చి ప్రతిపక్ష పార్టీల ఆందోళనలు పైన, ప్రజా సంఘాల ఉద్యమాల పట్ల అణచివేత ధోరణి సరైంది కాదని, గతంలో ఇలాంటి చట్టాలు చేసి ఉంటే అధికారంలోకి వచ్చేవారా అని ఇది సరైన పద్ధతి కాదని, ఏకపక్ష ధోరణిగా వ్యవహరించడం, రాష్ట్రంలో జరుగుతున్న విద్యార్థి యువజనుల బస్సు యాత్రను, ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న యాత్రలను అడ్డుకోవడమే లక్ష్యంగా వైయస్సార్ ప్రభుత్వం ఉందని, ప్రజాస్వామ్యంలో నిరసన వ్యక్తం చేస్తే హక్కు అందరికీ ఉందని, దీన్ని కాలరాయడమంటే అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గోవింద్ రెడ్డి, పట్టణ నాయకులు బాబు, చలపతి, ఫక్రుద్దీన్, వెంకటేష్, శ్రీరాములు, గంగాధర్, బసవరాజు తోపాటు పాల్గొన్నారు.

ఇసుక అక్రమంగా తరలిస్తే కఠినమైన చర్యలు

విశాలాంధ్ర-అమడగూరు: మండలంలో ఎక్కడైనా అక్రమంగా ఇసుక తరలించిన , ఇసుక నిల్వవుంచిన వారిపైన కఠినమైన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ రెడ్డి శేఖర్ మరియు ఎస్ఐ వెంకతనారాయణ లు పేర్కొన్నారు. శుక్రవారం హమ్మదాబాద్ గ్రామంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి తనిఖీలు చేపట్టారు. అధికారులకు రాబడిన సమాచారం మేరకు ఇసుక నిల్వలు ఉన్న ప్రదేశాలు పరిశీలించారు. పిఎంఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇసుక నిల్వలు ఉందన్న విషయం తెలుసుకున్న అధికారులు అక్కడికి వెళ్లి పరిశీలించడం జరిగిందన్నారు. అక్కడ నిల్వ ఉన్న ఇసుక నాడు నేడు కింద పాఠశాలలు నిర్మాణం కోసం ఇసుక రీచ్ నుండి టిప్పర్ల ద్వారా సరఫరా చేయడం జరిగిందని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారన్నారు. అదేవిదంగా ఇంటి నిర్మాణం కోసం 1 ట్రిప్ లేదా 2 ట్రిప్స్ వారి ఇంటి దగ్గర ఉన్నట్లు అధికారులు తెలిపారు. మండలలోని ప్రజలకు తెలియజేయడం ఏమనగా ఎంతటి వారైనా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు సమాచారం అందించిన , అధికారుల తనిఖీల్లో పట్టుబడిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలోని అన్ని చెరువులు, వంకలు, వాగులు అన్నిటిని పరిశీలించి ఇసుక అక్రమ రవాణాపై తగు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ రెడ్డిశేఖర్ ఎస్ఐ వెంకతనారాయణ పాల్గొన్నారు.

నేడే వన్‌మాన్ కమిషన్ ఫిర్యాదుల స్వీకరణ

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం నందు శనివారం కమిషన్ శ్యామల్ ఆనంద్ కుమార్ సబ్ కలెక్టర్ కార్యాలయం నందు బెంట ఒరియా, బోయ మరియు వాల్మీకుల సమస్యల అధ్యయనం మరియు వినతిపత్రాలను స్వీకరించేందుకు విచ్చేస్తున్నారని కమిషనర్ సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు వినతి పత్రాలు అందించవచ్చునని కుల సంఘాల నాయకులు ప్రజాసంఘాలు వారి యొక్క అభ్యంతరాలను తెలియవచ్చునని జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

పోలీస్ స్టేషన్ పరిశీలన

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్

కార్యాలయాన్ని శుక్రవారం సత్యసాయి జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్‌సింగ్ (ఐపిఎస్) స్టేషన్ ను పరిశీలన చేశారు. ఈ నేపథ్యంలో ఆయన పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డ్స్ లను పరిశీలించారు. స్టేషన్ పరిసరాలను,సీజ్ చేయబడిన వాహనాలను, లాకప్ కంప్యూటర్ గదులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పాత నేరస్తులపై మరియు రౌడీ షీటర్ల పై నిఘా ఉంచాలని, సమస్యాత్మక,ఫ్యాక్షన్ గ్రామాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, సంబంధిత గ్రామాలలో శాంతి భద్రతలు విఘాతం కలగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. స్టేషన్ పరిధిలో జరిగే చోరీలను అరికట్టాలని, చోరీలు జరగడానికి అవకాశం ఉన్న ప్రాంతాలలో నిఘా పెంచి, చోరీలకు అక్రమ మధ్య రవాణాకి అడ్డుకట్ట వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు

విశాలాంధ్ర -తలుపుల: స్థానిక మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి

నందు నిక్కచ్చిగా విధులు నిర్వహిస్తు ప్రజలు మన్నలను పొందుతూ వైద్య వృత్తికి వన్నెతెచ్చిన తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మున్వర్ భాష, గణతంత్ర వేడుకల దినోత్సవం సందర్భంగా కలెక్టర్ బసంత్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. గత 3 సంవత్సరాలుగా ఆయన సేవలకు ఉత్తమ అవార్డు అందుకోవడం తలుపుల మండల ప్రజానికం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-సోమందేపల్లి : మండల పరిధిలోని పందిపర్తి పంచాయతీ లో శు

క్రవారం పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే శంకర్ నారాయణ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామ సర్పంచ్ ఎర్రమ్మ మరియు వైసీపీ యువ నాయకులు గజేంద్ర ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు పూలతో గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందుకుండా ఉంటే వెంటనే వారికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులు ఆదేశించారు. అనంతరం స్థానిక సచివాలయాన్ని సందర్శించి సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యలు తీర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగమ్మ వెంకటరత్నం, మండల కన్వీనర్ నారాయణరెడ్డి, జడ్పిటిసి అశోక్, ఎంపీటీసీలు, సర్పంచులు ,వైసీపీ నాయకులు కార్యకర్తలు ,అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చింత తోపు వేలం పాట

విశాలాంధ్ర - అగళి: అగళి తోపాటు రాగినింగణపల్లి చింత తోపుకు శుక్రవారం ఆయా గ్రామసచివాలయంలో వేలం పాట నిర్వహించారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికిగాను అగళి గ్రామ పంచాయతీకి చెందిన చింతతోపును బేగార్లపల్లి హనుమంతరాయప్ప 62,000రూపాయలకు హెచ్చు పాటపాడి దక్కించుకోగా రాగినింగన హళ్ళి గ్రామ పంచాయతీ పరిధిలోని చింత చెట్టులను అగళి హనుమంతరాయప్ప 71,500 రూపాయలకు హెచ్చు పాట పాడి వేలం పాట దక్కించుకున్నారు. అగళి సర్పంచ్ లక్ష్మమ్మ హనుమంతరాయప్ప, నాగోజప్ప, విస్తరణ అధికారి పద్మ రాగినింగన, హళ్ళి గ్రామ పంచాయతీ సర్పంచ్ సన్నమ్మ రంగయ్య,వేలంపాట దారులు పాల్గొన్నారు.

పనులను వేగవంతం చేస్తాం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఈ ఆఫీస్ సర్వీస్ ద్వారానే మున్సిపాలిటీ కార్యాలయ పనులను మరింత వేగవంతం చేస్తామని, ఇప్పటికే జిల్లాలో గల మున్సిపాలిటీలలో ధర్మవరం



మున్సిపాలిటీ మొట్టమొదటి స్థానంలో కలదని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ హాలులో మున్సిపల్ కార్యాలయ అధికారులకు సిబ్బందికి ఈ ఆఫీస్ సర్వీస్ అనే కార్యక్రమాన్ని శ్రీ సత్య సాయి జిల్లా ఎన్ఐసి కలెక్టరేట్ టెక్నికల్ అసోసియేట్ రవికృష్ణ ద్వారా ఒకరోజు శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగింది. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రజలకు సేవలు అందించే వివిధ విభాగములలో అన్నింటినీ కూడా పేపర్ లెస్ ద్వారానే కంప్యూటర్లో ఇప్పటికే నమోదు చేయడం జరుగుతుందని, మరింత నైపుణ్యంతో ముందుకు వెళ్లడానికి కార్యాలయ సిబ్బందికి ఈ శిక్షణ తరగతులు నిర్వహించామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పేపర్ లెస్ ద్వారానే, కంప్యూటర్ లోనే మొత్తం పరిపాలన విధానాన్ని చేయడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో పలు అనుమానాస్పద అంశాలకు రవి కృష్ణ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఆనంద్, అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ విభాగం ఈఈ. సత్యనారాయణ ,టిపిఓ రెహమాన్, వివిధ విభాగముల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాద నివారణలో డ్రైవర్ల బాధ్యత కీలకం

విశాలాంధ్ర-పుట్టపర్తి: డ్రైవర్ల బాధ్యతగా రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు

నివారించవచ్చని డ్రైవర్లదే కీలక పాత్ర అని జిల్లా ఆర్టిసి ప్రజా రవాణా శాఖ అధికారి టి. మధుసూదన్ పేర్కొన్నారు . శుక్రవారం రోడ్డు భద్రత రవాణా ఉత్సవాలు ప్రారంభ రోజున పుట్టపర్తి డిపో గేట్ మీటింగ్ లో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల నుంచి ఫిబ్రవరి 2 వరకు జిల్లా వ్యాప్తంగా ఆయా డిపోలలో భద్రతా వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ రోజు శుక్రవారం డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం 28న శిక్షణ తరగతులు, 29న వాహనాల మరమ్మతులు, 30న డ్రైవర్ల కు ఆరోగ్య పరీక్షలు, 31న ప్రమాదాలు చేసిన డ్రైవర్ల కుటుంబాలకు కౌన్సిలింగ్, వచ్చే నెల ఒకటిన సిబ్బందిచే రక్తదాన కార్యక్రమం, రెండవ తేదీన డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా ఎలాంటి ప్రమాదాలు చేయని డ్రైవర్లను ఎంపిక చేసి ప్రశంసా పత్రాలతో పాటు నగదు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ శిక్షణలో ఉన్నత స్థాయి పోలీస్ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొంటారన్నారు. ప్రతి డిపోలోను ఈ ఏడాది రోజులు రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించాలని డిపో మేనేజర్లు ఆదేశించామన్నారు.

పాదయాత్ర విజయవంతానికి పూజలు

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి మండల

కేంద్రంలోని నాగాబావి ముత్యాలమ్మ అమ్మవారికి శుక్రవారం ఉదయం తెలుగు దేశం నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి నూట ఒక్క టెంకాయలను కొట్టారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర విజయవంతం కావాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్విఘ్నంగా విజయవంతం అయ్యేలా చూడాలని అమ్మవారిని ప్రార్థించారు. తెలుగుదేశం నాయకులు మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి మరియు మాడెం సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేయించారు. వారు 101 టెంకాయలు కొట్టి అమ్మవారిని వేడుకున్నారు. ముందుగా నారా లోకేష్ మొదటి అడుగు వేసే ఉదయం 11.03నిమిషాల శుభముహూర్తాన అమ్మవారికి పూలహారం మరియు టెంకాయలు సమర్పించి పూజలు చేశారు. అనంతరం ఆలయం ఆవరణలో 101 టెంకాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. కన్వీనర్ ముత్యాల రెడ్డి, మరియు నాయకులు మాడెం సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ పాదయాత్ర విజయవంతం కావాలని, ప్రతిఒక్కరూ లోకేషచేస్తున్న పాదయాత్రకు మద్దతు తెలుపుతూ యాత్రలో పాల్గొనాలని తెలియజేశారు. నాయకులు నాని, హరినాథ్ రెడ్డి, కానశివారెడ్డి, న్యామద్దల కిష్టప్ప, భార్గవ్ గౌడ్, చెన్నకేశవ గౌడ్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రథోత్సవం

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని చారిత్రాత్మక ప్రదేశమైనా రత్నగిరి గ్రామంలో వెలిసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నేత్రపర్వంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మరథోత్సవాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఉత్సవాలు ప్రతి ఏడాది మాఘ మాసంలో ఆనవాయితీగా వస్తుందన్నారు. వేకువజామున వేద పండితులు శ్రీవల్లి దేవసేన సమేతంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అభిషేకం, అంకురార్పణ, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించారు. స్వామివారికి వెండి బంగారు ఆభరణాలతో పాటు పూలతో అలంకరణ చేసి మహా మంగళహారతి గావించారు. తర్వాత ఉదయాన్నే ఆలయం ముందు బాగాన రథాన్ని నిలబెట్టి ప్రత్యేకంగా అలంకరించారు. వేద పండితులు రథం ముందు బాగాన శాంతిహోమం, దీక్షహోమం, బలిప్రధానం తదితర పూజలు చేశారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాన్ని మేళ తాళాలతో ఆలయం నుంచి సమీపాన ఉన్న రథం వద్దకు తీసుకెళ్లారు. విగ్రహమూర్తులను రథంలో కూర్చోబెట్టి



వందలాదిమంది భక్తుల నడుమ బ్రహ్మ రథాన్ని దేవాలయం ప్రాంగణం నుంచి సమీపాన కోటవీధి వరకు రథాన్ని లాగారు. ఈ సందర్భంగా భక్తులు తమ కోరికలు నెరవేర్చుకోవడం కోసం రథంపై పూలు పండ్లు తదితర వాటిని విసిరి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. బ్రహ్మ రథోత్సవాన్ని తిలకించడానికి గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల ఆంధ్ర, కర్ణాటక, రాష్ట్రాలకు చెందిన వారు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఆర్మీ మెడికల్ ఆఫీసర్ నియామకం

విశాలాంధ్ర-రొళ్ల: మండల కేంద్రంలో నివాసం ఉంటున్న

డాక్టర్ వెంకటరమణప్ప పద్మజ(చిట్టెమ్మ) గార్ల కుమారుడు డాక్టర్ వెంకట సాయి ప్రసాద్ భారత సైనిక వ్యవస్థలో ఆర్మీ మెడికల్ ఆఫీసర్‌గా ఎంపికయ్యాడని కుటుంబ సభ్యులు తెలిపారు.శుక్రవారం విశ్రాంత ఆర్మీ సైనికుల సంఘం నాయకులు రామేగౌడ్,కల్లప్ప,నంజేగౌడ్,రామకృష్ణప్ప, పాండు రంగేగౌడ్,సోమశేఖర్, మంజునాథ్,నరసింహమూర్తిలు, వెంకట సాయి ప్రసాద్‌కు పూలమాలవేసి శాలువతో సత్కరించి అభినందించారు.అదేవిధంగా తాలూకు నూతన ఎక్స్ ఆర్మీ సైని కుల సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు తెలియజేశారు. గౌరవాధ్యక్షులుగా కల్లప్ప,అధ్యక్షులు బి.రామెగౌడ్,సభ్యులుగా సోమ శేఖర్,మంజునాథ్,నరసింహమూర్తి,నంజేగౌడ్,రామకృష్ణప్ప ,పాండురంగే గౌడ్‌లను ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు.

టోర్నమెంట్ విజేతలకు అభినందనలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: 74వ రిపబ్లిక్ డే సందర్భంగా ధర్మాంబా బాస్కెట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 25 నుండి జరిగిన లోకల్ బాల బాలికల బాస్కెట్బాల్ టోర్నమెంట్ ఫైనల్ శుక్రవారం అని, ఇందులో కిరణ్మయి సల్మా జట్లు ఫైనల్ పోటీల్లో పోటీ పడగా కిరణ్మయి జట్టు విజేతగా నిలిచిందని బాస్కెట్బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి, ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్ శెట్టిపి జయ చంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం క్రీడా మైదానంలో మాట్లాడుతూ బాలుర విభాగంలో తరుణ్ జట్టు, మాధవ జట్టు ఫైనల్స్ లో పోటీ పడగా తరుణ్ జట్టు విజేతగా నిలిచిందని, నాణ్యమైన క్రీడాకారులను తయారు చేయుటకు లోకల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందన్నారు. బాలుర తరఫున నాలుగు జట్లు, బాలికల తరఫున నాలుగు జట్లు, మొత్తం ఎనిమిది జట్లు పోటీపడ్డాయని తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలియ తెలియజేస్తూ, మెడల్స్, ట్రో పీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మేడాపురం రామిరెడ్డి కార్యదర్శి హిదాయత్తుల్లా, ఉపాధ్యక్షులు నిమ్మ చంద్రశేఖర్ ,కోచ్ సంజయ్, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

అవార్డు రావడం సంతోషంగా ఉంది

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: రాష్ట్ర అవార్డు రావడం తనకెంతో సంతోషంగా

ఉందని, ఈ అవార్డు రావడానికి కృషిచేసిన నా కార్యాలయ అధికారులకు, సిబ్బందికి అంకితం చేస్తున్నట్లు ధర్మవరం తహసిల్దార్ యుగేశ్వరీ దేవి తెలిపారు. వారు విలేకరులతో శుక్రవారం మాట్లాడుతూ 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గవర్నర్ విశ్వ భూషణ్ హరి చందన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా, చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి చేతులమీదుగా మెమెంటోను ప్రశంసా పత్రంతో పాటు 15 వేల రూపాయల నగదు పారితోషకమును అందుకోవడం జరిగిందన్నారు. జిల్లా ధర్మవరం నియోజకవర్గ ఉత్తమ సహాయ ఎన్నికల అధికారిగా అవార్డును అందుకోవడం గర్వించదగ్గ విషయమని తన సంతోషాన్ని వెలిబుచ్చారు.ఈ అవార్డు రావడంలో జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ ఆర్డీఓ తిప్పే నాయక్ మార్గదర్శనాలు మేరకు తన విధులను నిర్వర్తించడమే ముఖ్య కారణం అని తెలిపారు. తనకు అవార్డు రావడం మరింత బాధ్యతలను పెంచడం జరిగిందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందేలా తప్పక కృషి చేస్తూ,నా కార్యాలయ అధికారులు సిబ్బంది ద్వారా ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు.కార్యాలయ అధికారులు,వీఆర్వోలు,వీఆర్ఏలు,సిబ్బంది పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రకు సంఘీభావం

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం

పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి సవిత ఆధ్వర్యంలో నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రకు సంఘీభావంగా ఆమె తన అనుచరులతో కలిసి కుప్పం వెళ్లి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఆమె లోకేష్ వెంట ఉంటూ ప్రార్థనలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

మహాధర్నా పోస్టర్లు విడుదల

విశాలాంధ్ర-కనగానపల్లి : జగనన్న కాలనీ సందర్శించి జగనన్న

కాలనీలో పోస్టల్ విడుదల చేయడం జరిగినది. పోస్టలొ ఏమనగా జగనన్న ఇస్తున్నటువంటి లక్ష 80000 పునాదులకే సరిపోతాయి కానీ మిగతా ఇల్లు కట్టుకోవడానికి ఇబ్బందిగా ఉందని, లబ్ధిదారులకు ఐదు లక్షలు ప్రభుత్వ మంజూరు చేయాలని, సిపిఐ రైతు సంఘ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ దశలవారీగా కలెక్టర్ ఆఫీస్ దగ్గర రేపు నెల 22వ తేదీ విజయవాడలో ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి లబ్ధిదారులకు ఇంటికి సరిపడేంత అమౌంట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ధర్నా జరుగును. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు బెల్లం మహదేవ్, మండల రైతు సంఘం అధ్యక్షులు వడ్ల గోవిందు, రైతు సంఘం నాయకులు నాగరాజు, మహానంది, మహేశ్వరయ్య పోస్టల్ విడుదల చేయడం జరిగినది.

పవన్ కళ్యాణ్‌ను దూషిస్తే సహించేది లేదు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: జనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ పై, బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి చేసిన వాక్యాలు సరికావని, పవన్ కళ్యాణ్ ను దూషిస్తే సహించేది లేదని ఖబర్దార్ అని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా శుక్రవారం చిలకం స్వగృహంలో విలేకరులతో వారు మాట్లాడుతూ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిని తరమడానికి పవన్ కళ్యాణ్ అవసరం లేదని, ఒకే ఒక్క జన సైనికుడు చాలు తస్మాత్ నోరు జాగ్రత్తగా పెట్టుకో అని,ఇకనుంచి రాయలసీమలో తిరగలేని హెచ్చరించారు.సజ్జల రామకృష్ణారెడ్డిని గూర్చి మాట్లాడుతూ ఆయన ప్రజల సొమ్ము తింటూ ప్రజలకు అన్యాయం చేసే సలహాలు ఇవ్వకుండా ప్రభుత్వానికి ప్రజా ఉపయోగకరమైన సలహాలు ఇవ్వాలని సూచించారు. ఇకపోతే బొచ్చ సత్యనారాయణ కు మాట్లాడడమే సరిగా రాదని ,మొదట మాట్లాడడం నేర్చుకోవాలని తెలిపారు.మా పార్టీ సింగల్‌గా వస్తుందా,కలిసి వస్తామా అనేది కాదని వైయస్సార్ ప్రభుత్వాన్ని ఓడించడమే మాలక్ష్యం అని వారిపై తీవ్రంగా మండిపడ్డారు.

ఘనంగా జరిగిన ఎలక్ట్రిషన్ డే

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : పట్టణంలో శుక్రవారం ఎలక్ట్రిషన్ డేను ఘనంగా ఎలక్ట్రికల్ ప్లంబర్ కార్మికులు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కార్మికులంతా కలుసుకొని థామస్ హల్వా చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎలక్ట్రీషియన్ చెక్ నా పథకాన్ని ఎగురవేసి, శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తదుపరి విద్యుత్ కార్మికులందరూ పదుల సంఖ్యలో కలిసి ఐక్యమత్యానికి నిదర్శనంగా అసోసియేషన్ ఆఫీసు నుండి గాంధీ సర్కిల్ వరకు బైక్ ర్యాలీని నిర్వహించి, గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, తమ నినాదాలను తెలియ జేశారు. అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ విద్యుత్ కార్మికులు నేడు జీవనాధారం ఇబ్బందిగా మారిందని, ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. విద్యుత్ కార్మికుల సమస్యలపై నిరంతరం అసోసియేషన్ పోరాటమును సంపుతుందని తెలిపారు.గోట్లురు అనాథశ్రమములో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు.అసోసియేషన్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలను అణిచివేయడానికి జీవో 1

విశాలాంధ్ర-కొత్తచెరువు : రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలను అణిచివేయడానికి వైసిపి ప్రభుత్వం జీవో నెంబర్ వన్ జారీ చేసిందని, ఇది వైసిపి ప్రభుత్వ నియంతృత్వానికే నిదర్శనమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్ తెలిపారు. కొత్తచెరువులోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో ప్రజాసంఘాలతో స్టడీ సర్కిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పుడో బ్రిటిష్ కాలం నాటి జీవోలను తీసుకొచ్చి ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నించకుండా వారి గొంతు నొక్కుతున్నారు అన్నారు. ఆర్టికల్ 19లో దేశ ప్రజలకు వాకు స్వతంత్రం వర్క్ ప్రకటించారని, అయితే ఈ ప్రభుత్వం మాట్లాడకుండా అడ్డగోడల జీవోలను వైసీపీ ప్రభుత్వం జారీ చేస్తున్నదన్నారు. ఏ సమావేశం నిర్వహించాలన్న పోలీసులు అనుమతి తీసుకోవాలని తెలుపుతున్నది అన్నారు. ఇలా చేయడం వలన ప్రజా సమస్యలు కూడా పరిష్కారానికి గురి కాలేదు అన్నారు. రాష్ట్రంలో ప్రశ్నించే వారే లేకపోతే ప్రజలకు న్యాయం ఎక్కడ జరుగుతుందని వారు కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలతో పాల్పడుతున్న అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోలు, డీజలు, గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా ప్రజలపై ఈ ప్రభుత్వం భారాలు మోపుతున్నారు అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల నుంచి వచ్చే మూలం చెల్లించుకోక తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గంగాధర్, భవన, నిర్మాణ సంఘం నాయకులు ముత్యాలు, హమాలీ యూనియన్ నాయకులు శంకర్ రెడ్డి, జయరాం, రామాంజి, వెంకటేష్, రాజేంద్ర, స్వచ్ఛభారత్ కార్మికులు నాగభూషన్, వరదరాజులు పాల్గొన్నారు.

మృతునికి నివాళి

విశాలాంధ్ర-పెనుకొండ:నగర పంచాయతీ 7వ వార్డు కౌన్సిలర్

యాసీన్ తండ్రి మహబూబ్ బాషా(80)అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకుని వారి నివాసం వద్దకు చేరుకొని భౌతిక దేహానికి పులా మాల వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనసభ్యులు మాలగుండ్ల శంకర నారాయణ మరియు పట్టణ ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్ సద్దాం,అగ్రి చైర్మన్ కొండలరాయుడు,మండల వైస్ ఎంపీపీ రామాంజ నేయులు, నరసింహ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.